

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

12 డిసెంబర్ 2025 పేజీలు : 08

శుక్రవారం


## వైసీపీ గూటికి చేరిన
# ఐదుగురు కార్పొరేటర్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థలో మేయర్ అవిశ్వాసానికి ముందు రాజకీయం రసవతరంగా మారింది. ఎవరు ఊహించని విధంగా ఐదు మంది కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలోకి గురువారం జంప్ అయ్యారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు నగర నియోజకవర్గం, నెల్లూరు రూరల్ కు చెందిన ఒక మహిళ కార్పొరేటర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో మళ్లీ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. నగరపాలక సంస్థలో మొత్తం 54 మంది కార్పొరేటర్ గాను మాజీ డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ రాజీనామా చేయడంతో 53 మంది కార్పొరేటర్లు ఉన్నారు. వారిలో మెజార్టీ సభ్యులు తెలుగుదేశం పార్టీలో ఉండగా వారిలో ఐదు మంది వైయస్సార్సీపి నుంచి మేయర్ పొట్లూరి స్రవంతి అవిశ్వాసానికి ముందే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. దీంతో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి 36 మంది కార్పొరేటర్లు ఉండగా వైఎస్సార్సీపీకి మేయర్‌తో సహా 17 మంది కార్పొరేటర్ ఉన్నట్లు సమాచారం. నెల్లూరు సిటీలో టీడీపీకి నలుగురు కార్పొరేటర్లు వెళ్లిపోవడంతో భారీ షాక్ తగిలినట్టు అయింది. వారిలో ఒకరిద్దరు బలమైన కార్పొరేటర్ కావడంతో వైసీపీకి బలం చేకూరినట్లు అయింది.

తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు

-మిగతా 2లో

## సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావడం
# అభినందనీయం





- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది : ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

సమాజాభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. గురు వారం నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని 27 బస్‌స్టేషన్లకు సంబంధించి ఎఎంఆర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పీవీఆర్ ఇంజనీర్స్, కాంట్రాక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల సహకారంతో సమకూర్చిన మెగా స్వచ్ఛ ఆర్టీసీ పరికరాల పంపిణీ మేళా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల రోజూవారీ ప్రయాణంలో ఆర్టీసీది కీలకపాత్ర అన్నారు. 80శాతం పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ సేవలు వినియోగించుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలకు, ఆర్టీసీకి మధ్య ఉన్న అనుబంధం విడదీయలేనిదన్నారు. అటువంటి గొప్ప సంస్థ ఆర్టీసీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, హామాలీలకు అవసరమైన డస్ట్‌బిన్లు, బకెట్లు, స్వెట్టర్లు, ఆప్రాన్లు, రెయిన్‌కోట్లు, క్లీనింగ్ లిక్విడ్స్ మొదలైన పరికరాలను తమ సొంత నిధులు రూ.22 లక్షలు వెచ్చించి సమకూర్చిన దాతలు ఆల్తూరి మహేష్‌రెడ్డి, పి.వి.రమణయ్యనాయుడును కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ సహకారంతో పాటు దాతలు కూడా తమ వంతుగా సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావడం పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి సేవలను మరింత నాణ్యంగా అందించేందుకు దృష్టి సారించినట్లు చెప్పారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆర్టీసీ ఒక వ్యాపార సంస్థ కాదని, ప్రజలకు సేవ చేసే సంస్థ అని చెప్పారు. ఆర్టీసీలో చిన్నస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు అందరూ సమష్టిగా ఒకే కటుంబంలా ఆర్టీసీ అభివృద్ధికి పనిచేస్తున్నట్లు చెప్పారు. గొప్ప మనసుతో ఆర్టీసీకి ఎందరో దాతలు తోడ్పాటు అందిస్తున్నారని, వారి సేవాభావాన్ని కొనియాడారు. స్వచ్ఛ ఆర్టీసీ సాధనలో భాగంగా కార్మికులకు రూ.22లక్షలు విలువజేసే పరికరాలను అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్టీసీలో ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లు, కండక్టర్లకు కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించారు. కార్మికులకు పరికరాలను, స్వెట్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్, ఎఎంఆర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావు, పివిఆర్ ప్రైవేటు లిమిటెడ్ నిర్వాహకులు పోతుగుంట వెంకట రమణయ్య నాయుడు, ఆర్టీసీ సిటిఎం రమేష్‌బాబు, సిఐ సునీత, సివిల్ ఎఈ సుభూషణరావు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అలెర్ట్.. ప్రజలు సెల్యూట్

- అర్ధ రాత్రి నగరంలో ఎస్పీ హల్.. చెల్
- నేరస్తులకు ఇక పోలీస్ సింహ స్వప్నం







**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నేరస్తుల పాలిట పోలీస్ వ్యవస్థ సింహ స్వప్నంగా మారింది.. నేరస్తులు ఆగడాలకు ఇక ఫుల్ స్టాప్ పడేందుకు జిల్లా పోలీస్ శాఖ జిల్లా వ్యాప్తంగా జల్లెడబడుతుంది. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో నెల్లూరు నగరంలో జిల్లా ఎస్పీ అజిత వేజండ్ల రాత్రిపూట గస్తేని ముమ్మరం చేశారు. స్వయంగా ఎస్పీ నగరంలో కాలినడకన నగర వీధుల్లో తిరిగి అందరిని పలకరించారు. ముఖ్యంగా హెూటల్స్, పెద్ద షాపింగ్ మాల్స్, చిరు వ్యాపారులను అడిగి తనదైన శైలిలో సమాదానాలు రాబట్టారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు రాత్రి పూట వెళ్లే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. నగరంలో ప్రధాన కూడళ్ళలో పోలీస్ సిబ్బందితో కాలినడకన బుధవారం అర్ధరాత్రి ఎస్పీ తిరగడం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపినట్లాయింది. నేరస్తులకు పోలీస్ గతంలో ఎన్నడూ లేనివిధంగా సింహాస్వాపమంగా మారడం ప్రజలలో పోలీస్ వ్యవస్థపై కోటి ఆశలు చిగురింపజేసాయి. ఆతరువాత ఎస్పీ అజిత వేజండ్ల మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ముఖ్యంగా నగరంలో రౌడీయిజం, నేరాలు భరతం పడతామని హెచ్చరించారు. అర్ధరాత్రులు సంచరించి నేరలకు పాల్పడితే సాహించేది లేదన్నారు. ప్రజలు నేరస్తులు గురించి ధైర్యంగా సమాచారం నిర్భయంగా సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్పీ వెంట సీఐ లు, ఎస్ఐలు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులను
# పారదర్శకంగా పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వెజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని నెల్లూరు, కందుకూరు, ఆత్మకూరు, కావలి డివిజన్లవారీగా నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ

-మిగతా 2లో

# ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా పరిష్కరించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

కేసులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్, ఎస్పీ కూలంకషంగా చర్చించారు. ప్రతి కేసు వివరాలను ఆయా డివిజన్ల డిఎస్పీలతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేసు నమోదైన వెంటనే ప్రాథమికంగా విచారణ చేపట్టి, చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. న్యాయ పరంగా సహాయం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు సెప్టెంబరులో 147 కేసుల్లో రూ.1.74 కోట్లు, నవంబర్‌లో 48 కేసులకు రూ.36.75 లక్షలు నష్టపరిహారంగా చెల్లించి నట్లు చెప్పారు. ఇంకా 65 కేసులకు రూ.94లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా మని, త్వరలోనే ఈ నగదు కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఎస్పీ డాక్టర్ అజితా వెజండ్ల మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కేసులను రాజకీయాలు, పార్టీలకతీతంగా పారదర్శకంగా నమోదు చేస్తున్నామని చెప్పారు. ఎటువంటి అక్రమ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు అన్ని స్టేషన్ల పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కేసుల విచారణలో వేగం పెంచినట్లు చెప్పారు. బాధితులందరికీ సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రతి కేసును పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన తీరు బాగుందని, ఇదేవిధంగా ఎప్పుడూ నిర్వహించాలని కోరారు. అన్ని కమిటీల కంటే డివిఎంసి కమిటీ చాలా కీలక మైనదని, ఈ సమావేశానికి అన్ని మండ లాల తహశీల్దార్లు, స్టేషన్‌హౌస్ ఆఫీసర్లు కూడా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్, ఎస్పీని కోరారు. మండలాల వారీగా సామాజిక భవనాల కోసం కేటాయించిన స్థలాలు, భవనాల మర మ్మతుల వివరాలను సేకరించి, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలోని పలు సమస్యలపై ప్రస్తావించారు. కేసుల విచారణ వేగవంతం, బాధితులకు నష్టపరిహారం, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. చాలా కేసులు



సంవత్సరాల తరబడి పెండిరగ్‌లో వున్నాయని, వెంటనే విచారణ వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సభ్యులు సూచించిన అన్ని సమస్యలపై కలెక్టర్, ఎస్పీ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఆర్డీవోలు వంశీకృష్ణ, పావని, డిఎస్పీలు శ్రీనివాసరావు, వేణుగోపాల్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మురళీ, గంధళ్ల శ్రీరాములు, ప్రభాకర్, యేసేబు డి, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గూటికి చేరిన

# ఐదుగురు కార్పొరేటర్లు



*(మొదటి పేజీ తరువాయి)*

మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నోటీస్ ఇచ్చి ఉండడంతో, అందుకు జిల్లా కలెక్టర్ మేయర్ పై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఈనెల 18వ తేదీ ఇచ్చి ఉన్నారు. అవిశ్వాస తీర్మానానికి తెలుగుదేశం పార్టీ సిద్ధమవుతున్న సమయంలో ఎవరు ఊహించని విధంగా టీడీపీ నుంచి ఐదు మంది కార్పొరేటర్లు మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ తెలుగుదేశం పార్టీ మిగతా కార్పొరేటరలలను దక్కించుకునేందుకు వారి వారి ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద నగర పాలక సంస్థలో రాజకీయం ఆసక్తికరంగా మారింది.

# కనుమరుగవుతున్న కళారూపాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో క్రమాణా ప్రాచీన కళారూపాలు కనుమరుగవుతున్నాయి. జానపదకళలు, ప్రాచీన సాంప్రదాయ కళలు, ఆటలు, క్రీడలు అంతరించిపోతుండగా రంగస్థల నాటకాలను ఆదరణ గణనీయంగా తగ్గింది. బుర్రకథలు, హరికథలు, ఒగ్గు కథలు, జానపదగేయాలాపనలు,జానపద నృత్యాలు కానరావడం లేదు. రంగస్థల నాటకాలకు ఆదరణ బాగా తగ్గిపోయింది. ఎంతోకొంత భక్తిచింతామణి రంగస్థల నాటకానికి ఆదరణ ఉండగా గత ప్రభుత్వం చింతామణి నాటకప్రదర్శనను రద్దుచేసింది. దాంతో పలువురు కళాకారులు ఉపాధికోల్పోయారు. తోలుబొమ్మలాటలు, వీధినాటకాలు, చెక్కభజనలు, యక్షగానాలు, అంతరించి పోయాయి. పండరిభజనలు, కోలాటాలు అక్కడక్కడా కన్పిస్తున్నాయి. గతంలోలాగా కబడ్డీ, ఖోఖో, చెడుగుడు, బొంగరాలు, చెమ్మచెక్క, కుందుడుగుమ్ము, పరుగుపందాలు, గోలీలాటలు , బిళ్ళంగోడు, పులిజూదం, కోతికొమ్మచ్చి, చదరంగం, కూతాట, తదితర ఆటలు కానరావడం లేదు. ఇదిలా ఉండగా గంగిరెద్దులాటలు, గొబ్బెమ్మలు, కాటికపాపన్నలు,హరిదాసులు కూడా కానరావడం లేదు. వేములస్వామిగుర్రాలు కానరావడం లేదు. సంక్రాంతి సందర్భంగా హరిదాసులు, గంగిరెద్దులు, పగటివేషగాళ్ళు కానరావడం లేదు. ఆదివారం ఆత్మకూరుకు ఒక గంగిరెద్దుతో ఆ ఎద్దును ఆడించేవ్యక్తి రాగా ఆయనను పలకరిస్తే తమకు ఆదరణ బాగా తగ్గిందని, గతంలో తమ కుటుంబాలు గంగిరెద్దులాటల ద్వారా జీవనం సాగించేవారని, నేడు నిరాశాజనకంగా మారిందని, గంగిరెద్దుల కులస్థులమైన తాము ఇంకా కొందరం తమ



వృత్తిగా కొనసాగిస్తున్నామని, తమ బిడ్డలు చదువువైపు మళ్ళించామని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా మార్కాపురంకు చెందిన కొమ్మా వెంకటేశ్వర్లు గంగిరెద్దును అలంకరించుకొని ఇంటింటికొచ్చి ఎద్దును ఆడిస్తూ సంభావనలు అడుగుతుండగా జనాలు పెద్దగా స్పందించడం, తిలకించడం, సంభావనలు ఇవ్వడం కానరాలేదు. గతంలో గంగిరెద్దులతో గ్రామాల్లో కూడళ్ళలో రెండు ఎద్దులు రాముడు, సీత అంటూ వివాహం జరిపినట్లుగా ఆటలాడిస్తుంటే జనాలు గుమికూడి తిలకించేవారు. నేడు ఆ ఎద్దులతో ఇంటికి తిరిగి యాచన చేసే పరిస్థితి ఏర్పడింది. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కాపురంలో తమ కులస్థులం 300కుటుంబాలవారం ఉన్నామని, తమ తరంవారం మాత్రం నెల్లూరు,ప్రకాశం, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తూ అరాకొరగా గంగిరెద్దులతో సంభావనలు స్వీకరించి వెళుతున్నామని, ఆశించినమేరకు ఫలితం ఉండడం లేదని ఆయన వివరించాడు. ప్రభుత్వపరంగా ఉత్సవాల్లో తమ గంగిరెద్దుల ప్రదర్శనలు ఏర్పాటుకు అవకాశం కల్పిస్తే తమకు తగినవిధంగా జీవనోపాధి లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఏడాదిలో 75శాతం రోజులు స్వగ్రామం వదిలి వివిద ప్రాంతాల్లో గంగిరెద్దులతో ఆటలాడిస్తుండేవారమని, నేడు ఆపరిస్థితి లేదని, వృత్తిని వదులుకోలేక కొంతమేరకు కొనసాగిస్తున్నామని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# పదమూడేళ్ళయినా పూర్తికాని తహశిల్దారు కార్యాలయభవన నిర్మాణం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో అనేక భవనాలు నిర్మాణంలో అర్ధాంతరంగా నిలిచిపోవడం, వాటిని గురించి పట్టించుకొనకపోతుండడం పరిపాటిగా ఉండగా అత్యంత ప్రాధాన్యత కలిగిన మండల రెవిన్యూకార్యాలయ భవనం దశాబ్ధం దాటినా నిర్మాణం పూర్తికాకుండా దర్శనమిస్తుండడం గమనార్హం. దిత్వా తుఫాన్ రావడం,వర్షాలు కురుస్తుండడం, మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు వస్తుండడంతో సిబ్బందిలో ఆందోళన కన్పిస్తోంది. నూతన భవనాలు ఒకటికాదు, రెండు కాదు ఏకంగా 12సంవత్సరాల క్రితం శంఖుస్థాపన గావించబడి పనులు ప్రారంభమై శ్లాబ్‌లెవల్‌కు చేరగా ఈనాటికీ పూర్తికాకుండా అదేపరిస్థితి కొనసాగుతోంది. ప్రస్థుతం తహశిల్దారు కార్యాలయం కొనసాగుతున్న

## వర్షాలతో సిబ్బందిలో ఆందోళనకరం

బ్రిటిష్‌కాలంనాటి భవనం శిధిలావస్థకు చేరుకోగా వర్షాలకు ఉరుస్తుండడంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందిపడుతుండడంతోపాటు రికార్డులు తడిచిపోతాయనే ఆందోళనతో కొనసాగుతున్నారు. భవన పైకప్పుకు తార్పాలిన్ పట్టలు కప్పుకొని కాలం వెళ్ళబుచ్చుతున్నారు. 2012లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు ఆత్మకూరు శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తూ దాదాపు 2500కోట్ల రూపాయల నిధులు సాధించి అనేక రోడ్లు, భవనాలు, సంస్థలు, వంతెనలు తదితరాలను సాధించారు. అందులోభాగంగా ఆత్మకూరు మండల రెవిన్యూకార్యాలయ ఆవరణలో తహశిల్దారు కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, సబ్‌ట్రెజరీ భవనాల నిర్మాణాలకు 3కోట్ల రూపాయలను ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించి అప్పటి రెవిన్యూమంత్రి ఎన్.రఘువీరారెడ్డిని రప్పించి శంఖుస్థాపనలు గావించారు. కాగా ట్రెజరీ కార్యాలయం తమ శాఖనిధులు సాధించుకొని భవనం నిర్మించుకొని శిధిలమైన భవనం నుండి నూతన భవనంలోకి మారారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయ భవనం నిర్మాణం నిలిచిపోయిఉండగా ఏడాదిన్నర క్రితం అప్పటి కలెక్టర్ చొరవతీసుకొని పనులు పూర్తిచేయించి ప్రారంభోత్సవం గావించి ఆర్డీవో కార్యాలయాన్ని నూతన భవనంలోకి తరలించారు. ఇక తహశిల్దారు కార్యాలయ భవనం మాత్రం అలాగే శ్లాబ్‌లెవల్‌లో దర్శనమిస్తోంది. అయితే ఈ ఈదపా మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా ఆనం రామనారాయణరెడ్డి విజయం



సాధించడం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతుండడం జరగ్గా ఆయన ఈ భవనాన్ని పరిశీలించి తాను ఆనాడు మంజూరుచేయించి ఇంకా పూర్తికాకపోవడం బాధాకరమని పేర్కొంటూ పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ ఇంకా సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడం లేదు. వర్షాకాలంలో అధికారులు, సిబ్బంది తీవ్రంగా ఇబ్బందిపడుతూ ఆందోళన చెందుతున్న పరిస్థితిని గమనించి ఇప్పటికైనా ఈ భవనం నిర్మాణం పూర్తిచేయాలని, రామనారాయణరెడ్డి ఎంతో శ్రద్ధతో నిధులు సాధించిన భవనాన్ని పూర్తిచేసి ఆయన సంకల్పానికి సార్ధకత చేకూర్చాలని సర్వత్రా కోరుతున్నారు.

# అటల్ మోడీ సూపరీ పాలన బస్సు యాత్ర సన్నాహక సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో గురువారం అటల్ మోడీ సూపరీ పాలన బస్సు యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక విఆర్ ఫంక్షన్ ప్లాజాలో జరిగిన ఈ సమావేశంలో మండల కన్వీనర్ అంబటి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీన నెల్లూరులోని ముత్తుకూరు గేట్ సెంటర్లో జరిగే సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శేషారెడ్డి జిల్లా అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌లు హాజరవుతారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్రలో భాగంగా గురువారం ధర్మవరంలో ప్రారంభమైందని ఈ యాత్ర 15వ తేదీకి నెల్లూరు చేరుకుంటుం దన్నారు. అటల్ మోడీ సూపర్పారన బస్సు యాత్ర తరువాత మాజీ ప్రధాని ఏవి వాజ్పాయ్ విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మానికి సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశం లో నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ సుపరిపాలన అభివృద్ధి సంక్షేమ వంటి వివిధ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో భాగంగా ఈ బస్సు యాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గని రమణయ్య మద్దూర్ నాగేశ్వర్రెడ్డి మాదినేని నాగేశ్వరరావు దాదిరెడ్డి నారాయణ ఎం.కోటారెడ్డి ఎం.రామచంద్ర ఏ నాగేంద్ర రాఘవేంద్ర సుధాకర్ తదితరులు ఉన్నారు.

# టింబర్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం మద్దూరు పాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సా మిల్లును ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం సామిల్లు యజమానులు వార్డు నాయకులు వారిని ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం మిల్లును ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిపో యజమాని రమేష్ బాబు కుటుంబానికి శు భాకాంక్షలు తెలిపారు. కొత్త వ్యాపారం అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. కావలి పరిసర ప్రాంతాల్లో చెక్కల సరఫరా, కార్పెంటర్ వర్క్స్, నిర్మాణ సామాగ్రికి, న్యాయమైన సేవలు అందించాలని లక్ష్యంతోను డిపోను ఏర్పాటు చేసినట్లు యజమానులు తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని, చిన్న వ్యాపారులకు ఉపయోగకరంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, వ్యాపారస్తులు స్థానికులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రత్యేక సేవా శిబిరం





**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు సీవీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన జాతీయ సేవాపథకం ప్రత్యేక సేవా శిబిరం ఆధ్వర్యంలో సీవీకే జిజెసి విద్యార్థినీ విద్యార్థులు మల్లమ్మగుంట ప్రాంతంలో నిర్వహించిన క్యాంప్ గురువారం ముగిసింది. ఈ క్యాంప్ గత నెల 25వ తేది నుంచి 30వ తేదీ వరకు నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేపట్టామని, దిత్వా తుఫాన్ కారణంగా చివరి రోజు వాయిదా వేసిన కారణం గా గురువారం క్యాంప్‌ను కొనసాగించి ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ముగించడం జరిగిందని కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి సాయికిరణ్ తెలిపారు. 7వ రోజు క్యాంప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ బీ.క్రిష్ణవేణి పాల్గొని స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ బి.కృష్ణవేణి మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కని సేవగుణం సామాజిక కార్యక్రమాలు, పర్యావరణం భాధ్యత అలవాటు చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో సుకుమార్, సరిత, సుధాకర్, గౌస్, పెంచలయ్య, రామలింగయ్య, కవిత, ఆషాలత విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లింకు రోడ్డు మంజూరు చేయండి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** కచ్చి దేవ రాయపల్లి నుంచి పాతదేవరాయపల్లి వరకు లింకు రోడ్డు మంజూరు చేయాలని ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మంజూరు చేయాలని కోరామని కచ్చిదేవరాయపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లినేని ప్రభాకర్ పేర్కొన్నారు. శు క్రవారం కచ్చి దేవరాయపల్లి గ్రామంలో బొల్లినేని ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలోని స్మశాన వెళ్లే దానికి సిమెంటు రోడ్డు మంజూరు చేయించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డిని కోరగా ఆయన వెంటనే స్పందించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో మాట్లాడి సిమెంటు రోడ్డు మంజూరు చేయించారని ఈ పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. ఎస్సీ కాలనీలో కూడా సిమెంటు రోడ్డు వేశామని అన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తోనే కచ్చి దేవరాయపల్లి గ్రామ అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు. గ్రామానికి 14 గోకులాలు మంజూరు చేశారని ఆ పనులు కూడా పూర్తి చేశామన్నారు.

గత ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామంలో వేగవంతంగా పనులు జరుగుతున్నా యని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని దీని ప్రకారం పనులు చేపడతామని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధికి కృషిచేసిన ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి ధన్యవాదాలు వివరించారు.

# రోడ్డుకు మోక్షం కల్పించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని సోమశిల సెంటర్ రోడ్డు నుండి ఎల్ఐసి కార్యాలయం వరకు, డిపో. వరకు ప్రతిరోజు రహదారి నుండి పైకి లెగుస్తున్న దుమ్ము కారణంగా పూర్తిగా రోడ్డు నిర్మాణం జరిగే లోపు మన శరీరంలోని ఊపిరితిత్తులు ఇలా దుమ్ము దూళి కణాలతో నిండిపోవచ్చునని, వెంటనే ఈ రోడ్డుకు మోక్షం కల్పించాలని జనాలు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో దుమ్ము, ధూళి సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఈ దుమ్ము, ధూళి వలన తీవ్రమైన శ్వాస కోసం వ్యాధులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే గుండే పోటు మరణాలు, క్యాన్సర్ కూడా దారి తీసే అవకాశాలు ఉన్నాయని శాస్త్రవేత్తల ద్వారా తెలుస్తుంది. ఈ సమస్యకు వీలైనంత త్వరగా మంత్రి పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

# పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు



**సైరాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని చీకవోలు పంచాయతీ పరిధిలో పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు చీకవోలు గ్రామపంచాయతీ పరిధిలోని అన్నం రాజుపల్లి గ్రామంలో గురువారం నెల్లూరు జిల్లా పంచాయతీ అధికారి వసుమతి, పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి నివేదిక అందజేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సుభద్ర, డిప్యూటీ ఎంపీడీవో మురళీకృష్ణ, పంచాయతీ సెక్రటరీ, చీకువోలు రెవెన్యూ వీఆర్వో, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సదా అవకాశం : తహసీల్దార్ సుభద్ర



**సైదాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు 15/6/2024 జూన్‌కి ముందు కొనుగోలు చేసిన భూములను సన్నా చిన్న కారు రైతులు క్రమబద్ధీకరించు కొనే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని సైదాపురం తహసీల్దార్ సుభద్ర కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సైదాపురం మండలంలో సుమారు 50 శాతం మేర సాదా బైనా మా కొనుగోళ్లు జరిగి ఉన్నాయని ప్రభుత్వం ప్రస్తుతం 31/12/2027వ తేదీ వరకు పొడిగించిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని శాశ్వత హక్కులు పొంది సదరు భూమిపై హక్కులు పొందవచ్చన్నారు. సాదాబైనామా క్రమ బద్ధీకరణ విషయంలో ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వీలైనంత మేర రైతులకు సాయం చేసేలా రెవిన్యూ సిబ్బంది వ్యవహరించాలన్నారు.

# కచ్చి దేవరాయపల్లిలో సీసీ రోడ్డు పనులు పరిశీలన



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం కచ్చి దేవరాయపల్లి గ్రామంలో గురువారం సిమెంట్ రోడ్డు పనులను ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, పంచాయతీరాజ్ ఏఈ శివారెడ్డి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత పై ఎంపీడీవో, పంచాయతీ శాఖ ఏఈ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అంబటి రామచంద్రయ్య, కచ్చి దేవరాయపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లినేని ప్రభాకర్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యరహిత సమాజ నిర్మాణం..

# విద్యార్థుల బాధ్యత : ఆర్డీఓ వంశీకృష్ణ




**కావలి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు ర్యాగింగ్ మొదటి శత్రువు ఐతే, మాదకద్రవ్యాలు రెండవ శత్రువు అని కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ పేర్కొన్నారు. గురువారం పీబీఆర్ విశ్వోదయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆధ్వ ర్యంలో భారీ యాంటీ-డ్రగ్, యాంటీ-ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం జరిగింది. కావలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎం.వంశీ వంశీకృష్ణ సూచన మేరకు డ్రగ్స్ దుర్వినియోగం, ర్యాగింగ్ పై జీరో టాలరెన్స్ వైపు సంస్థ యొక్క నిబద్ధతను బలోపేతం చేయడానికి, ఇన్‌స్టిట్యూట్ యొక్క యాంటీ-ర్యాగింగ్ సెల్, యూత్ రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. సెమినార్ హాల్, కాటన్ బ్లాక్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.వంశీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క చట్టపరమైన, సామాజిక పరిణామాలను, అలాగే ర్యాగింగ్ కార్యకలాపాలపై కఠినమైన చర్యలను గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతీ మనిషి జీవితంలో 16 నుండి 25 సంవత్సరాల వయసులో అత్యధికమైన నైపుణ్యాలు, శక్తి కలిగి ఉంటారని, దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు తన విద్యార్థి జీవితంలో చూసానని అన్నారు. మాదకద్రవ్యాలకు బానిసయ్యి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనిల్ కుమార్ మాట్లాడుతూ.. సురక్షితమైన, మాదకద్రవ్యాలు లేని, సహాయకారిగా ఉండే అకడమిక్ వాతావరణాన్ని నిర్ధారించడానికి సంస్థ తీసుకుంటున్న చర్యలను వివరించారు. కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై చూపే ప్రభావం, నష్టాలను వివరించారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఏజిపి పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ.. యాంటీ-ర్యాగింగ్, యాంటీ-డ్రగ్ చట్టాలకు సంబంధించిన న్యాయపరమైన చర్యలు, శిక్షలు, జరిమానాలు, విధానాల గురించి వివరించారు. అనంతరం మాదకద్రవ్య వ్యతిరేక ప్రచార వారోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు డి.రవిప్రకాష్, బి.ప్రసన్న కుమార్, ఎన్.ప్రణీత్, జి.హరనాథ్, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా. ఎస్.గిరీష్ గాంధీ, కో కోఆర్డినేటర్ డా. ఎండి హయత్ రజ్వీ, యాంటీ-ర్యాగింగ్ సెల్ కన్వీనర్ ప్రొఫెసర్ పి.ఈశ్వరయ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కె.హరినారపరెడ్డి, ఆరికట్ల మధుసూదనరావు, సభ్యులు బెజవాడ అభిసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపాధిత పార్కులు పూర్తి చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో బట్టేపాడు రోడ్డు వద్ద వాటర్ ప్లాంట్ దగ్గర ఒక ఎకరం స్థలంలో ఉద్యానవనం ఏర్పాటు చేసేందుకు ఐదు సంవత్సరాల క్రితమే సుమారు రూ.2.50కోట్ల రూపాయలు పురపాలక సంఘం నిధులను కేటాయించి ఏమాత్రం అభివృద్ధి చేయకుండా కేవలం ప్రహరీ ఫెన్సింగ్కు పిల్లర్లకే మాత్రమే నిర్మించి అసంపూర్తిగా పురపాలక సంఘ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉద్యానవనం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఎస్ఎంకె పార్కు స్థలం ఆత్మకూరు గ్రామపంచాయతీగా ఉన్న సమయంలోనే పట్టణం నడిబొడ్డున ప్రజలకు అందుబాటులో ఒక మంచి పార్కు ఉండేది. సదరు పార్కు నిర్వహణ సరిగా లేక మూల పడిపోయింది. సుమారు 50 సంవత్సరాల క్రితం ఈ స్థలాన్ని పోస్టల్ డిపార్ట్మెంట్ వారికి మార్కెట్ ధరకు రెవెన్యూ శాఖ వారు అప్పగించారు. అయితే ఈ స్థలం ఆత్మకూరు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు వారికి చెందినదని డైగ్లాట్‌లో నమోదై ఉన్నది. ఇతరుల స్థలాన్ని మరో శాఖకు బదిలీ చేయడం (అదీ మార్కెట్ విలువకు) చెల్లుతుందా లేదా 2012లో అప్పటి జిల్లా కలెక్టర్ వారు ఈ కేటాయింపును రద్దు పరచి ఉన్నారు. పోస్టల్ శాఖ వారు ఈ రద్దు పరచడాన్ని గౌరవ హైకోర్టులో స్టే ఉత్తర్వులు పొంది ఉన్నారు. ఆత్మకూరు 12, 13 వార్డుల పరిధిలో ఒక్క ఎకరం స్థలం పార్కుగా ఉన్నది. ఈ పార్కును అభివృద్ధి చేసేందుకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఒక కోటి రూపాయల నిధులను కేటాయించారు. ఆ నిధులను ఖర్చు చేయలేదు. ఆ తరువాత ప్రస్తుత పాలకవర్గం 16 లక్షల రూపాయలను ఇదే పార్కు అభివృద్ధి కొరకు కూడా కేటాయించారు. ఈ నిధులను కూడా ఖర్చు చేయలేదు. ఇది బహిర్భూమిగా ఉపయోగిస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ప్రాంతపు యువత అనేక పర్యాయాలు ఈ స్థలాన్ని అభివృద్ధి చేయాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు 10 పర్యాయాలకు పైగా వినతి పత్రాలు కూడా సమర్పించారు. ఇలా ఆత్మకూరు పట్టణంలో 20 వార్డుల ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ మూడు పార్కు స్థలాలను అభివృద్ధి చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం మంత్రి నెల్లూరుపాలెం సెంటర్‌లో ఒక్క కోటి 40లక్షల రూపాయలతో నగర ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయడం ఆహ్వానించదగిన పరిణామమే. అయితే అనేక సంవత్సరాల నుంచి కోట్లాది రూపాయల ధనాన్ని పైన తెలిపిన పార్కుల కొరకు కేటాయించి ఖర్చు చేయక నిర్లక్ష్యానికి గురైన ఈ పార్కులను వివరంగా సమీక్షించి ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ మూడు పార్కు స్థలాల మీద కూడా దృష్టిని ఉంచి ప్రజలకు అందుబాటులో తేవాలని ఆత్మకూరు పౌర సమాఖ్య తరపున కోరుకుంటున్నాము.

# పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం కాటేపల్లి గ్రామ నివాసిజిలాని గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగంపైవిలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనపంచాయతీ నిధుల దుర్వినియోగంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ.. కాటేపల్లి పంచాయతీ నిధులకు సంబంధించిన పలు అంశాలపై పీజీఆర్ఎస్ ద్వారా అర్జీలు సమర్పించినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా జిల్లా కలెక్టర్కు కూడా మరోసారి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆర్డీజీపై విచారణ చేపట్టేందుకు కందుకూరు డిఎల్‌పిఓను విచారణ అధికారిగా నియమించినట్లు తెలియజేశారు. విచారణ అనంతరం 22 లక్షల 66,438 రూపాయల దుర్వినియోగం జరిగినట్లు జిల్లా అధికారులకు నివేదిక అందినట్లు తెలిపారు. ఈ నివేదిక నేపథ్యంలో గ్రామ సర్పంచ్‌కు చెక్ పవర్ రద్దు చేసినట్లు జిలాని వెల్లడించారు. అయితే, ఈ దుర్వినియోగం జరిగిన సమయంలో ఇద్దరు కార్యదర్శులు పంచాయతీలో విధులు నిర్వహించారని, కానీ వారిపై ఎటువంటి షోకాస్ నోటీసులు జారీ చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని అన్నారు. దుర్వినియోగం చేసిన నిధులను తిరిగి పంచాయతీ ఖాతాకు జమ చేస్తే గ్రామ అభివృద్ధికి ఎంతో మేలు జరుగుతుందని, గత 11నెలలుగా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నానని జిలాని తెలిపారు. అదేవిధంగా నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏపీఎస్ నియోజకవర్గ కన్వీనర్‌గా చందు, కో - కన్వీనర్‌గా వినయ్





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏపీఎస్) ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్‌గా గోపిదేసి చందు, కో-కన్వీనర్‌గా వినయ్‌ని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు అశోక్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా నూతన ఏపీఎస్ ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ చందు, కో-కన్వీనర్ వినయ్‌లు మాట్లాడుతూ.. తమ మీద నమ్మకంతో ఆంధ్ర విద్యార్థి సంఘం ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్‌గా, కో-కన్వీనర్‌గా బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్ గారికి,రాష్ట్ర అధ్యక్షులు మల్లవరపు అశోక్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని, ఆత్మకూరు నియోజకవర్గంలో ఆంధ్ర విద్యార్థి సంఘం అన్ని మండలాలలో కష్టపడి పని చేస్తామని తెలియజేశారు.

## ఘనంగా వల్లి సిల్క్స్ నూతన షో రూమ్ ప్రారంభం




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ట్రంక్ రోడ్‌లో వల్లి సిల్క్స్ నూతన షో రూమ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సినీ హీరో రోహిత్‌తో, యజమాని, పారిశ్రామికవేత్త కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వల్లి సిల్క్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ షోరూమ్ నూతన ప్రారంభం సందర్భంగా ప్రజలకు అనేక ఆఫర్లను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రతి 999 రూపాయల కొనుగోలుపై లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేస్తున్నామన్నారు. ప్రతి 50వేలు కొనుగోలుపై 10 చీరలు, లక్ష రూపాయల కొనుగోలుపై 20 చీరలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలియజేశారు. లక్కీ డిప్‌లో గెలుపొందిన ముగ్గురికి వారి మొత్తం బిల్లులో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లి సిల్క్స్ కళ్యాణ్, సురేష్, రాజన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## శునకాలు పట్టివేతకు స్పెషల్ డ్రైవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్ నేతృత్వంలో వీధుల్లో సంచరించే శునకాలను నియంత్రించే క్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. స్థానిక గాంధీ నగర్, ఎంజీబీ మాల్, దర్గామిట్ట ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ ద్వారా 10 వీధి శునకాలను పట్టుకుని స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని ఎబిసి సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్ మాట్లాడుతూ.. రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, వాటి యజమానులు సంరక్షించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయాలకు కారణం అవుతున్న రోడ్లపై తిరిగే పశువులను తప్పనిసరిగా గోశాలలకు తరలిస్తామని డాక్టర్ హెచ్చరించారు.

## రాధాకృష్ణ గౌడ్‌కి శుభాకాంక్షలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర మాజీ బిజెవైఎం కార్యవర్గ సభ్యులు కేకేవీఎస్ ధనేష్ నాయుడు నూతనంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ముక్కు రాధాకృష్ణ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారత సైన్యానికి విరాళాల సేకరణ




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారామపురం ఆదర్శ పాఠశాలకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఆదర్శ పాఠశాల నుంచి ప్రిన్సిపల్ సమీరారెడ్డి, పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనర్స్ లావణ్య, ఫరీద్ ఆధ్వర్యంలో ర్యాలీగా సీతారామపురం బస్టాండ్ సెంటర్‌కు చేరుకుని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సమీరారెడ్డి మాట్లాడుతూ.. ఎండనక వాననక మంచు కొండల్లో ఉంటూ భారత దేశంను కంటికి రెప్పలా కాపాడుతున్న సైన్యంకు దేశ ప్రజలంతా మీ వెంటే ఉన్నాం అనే నినాదాన్ని 100కోట్ల భారతీయులలో నింపే దానికోసమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. పిలుపుమేరకు ఈ ఫ్లాగ్ డే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అవసరం వస్తే ప్రతి ఒక్కరూ భారత సైన్యం వెంట నిలబడతాం వారి సంక్షేమంలో మేము సైతం ముందుంటాం అనే నినాదాన్ని ప్రతి ఒక్క ప్రజల్లో కల్పించే విధంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థులకు దేశభక్తి పెంచడం, దేశం యొక్క గొప్పతనాన్ని వివరించడం, దేశభక్తిని వివరించడం, సేవా గుణం కలిగించే విధంగా పనిచేస్తారని తెలిపారు. దేశాన్ని ఎలా అయితే సైనికులు కాపాడుతారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కూడా స్కూల్ రక్షణ కవచల్లా ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఆర్టీసీ బస్సులలో, వ్యాపార దుకాణాల సముదాయాల్లో, బస్టాండ్ లోని ప్రజల నుంచి హుండీలో నిధులను సమకూర్చారు. పలువురు ప్రజలు విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

# నెల్లూరులో 13, 14న ఎడ్యుకేషనల్ ఎక్స్ పో




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్‌లో అతి పెద్ద ఎడ్యుకేషనల్ ఎక్స్ పోను నేషనల్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు అనిల్ గార్డెన్స్‌లో ఈనెల 13, 14వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జనరల్ సెక్రటరీ సోమశేఖర్, అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు. నెల్లూరు ప్రెస్‌క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశం నలుమూలల నుండి 92 ప్రముఖ ఇంజనీరింగ్, మెడికల్, ఆర్కిటెక్చర్ హెూటల్ మేనేజ్మెంట్, ఎంబీఏ, ఇతర మేనేజ్మెంట్ ప్రొఫెషనల్ కోర్సుల టాప్ యూనివర్సిటీల మేనేజ్మెంట్ అధికారులు హాజరవుతారన్నారు. అదే విధంగా ఇంటర్, డిగ్రీ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా ఈ ఎక్స్ పో ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఉన్నత విద్యపై సందేహాలను నివృత్తి చేస్తారన్నారు. కోర్సుల అవకాశాలు, కెరీర్ గైడెన్స్, విశ్వ విద్యాలయాల సదుపాయాలు, ఫీజులు, క్యాంపస్ వివరాలు తెలియజేస్తారన్నారు. ఎక్స్ పోలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులకు ఫీజులో రాయితీ ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణ, వెంకటేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

- పల్స్ పోలియోను విజయవంతం చేయండి
- యుపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా డిసెంబర్ 21న పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ నగర్ యుపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గురువారం వైయస్సార్ నగర్ యుపీహెచ్‌సీ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు పల్స్ పోలియోపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ డిసెంబర్ 21న అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, డిసెంబర్ 22, 23 తేదీల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి, చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి వాక్సిన్ అందిస్తారని వివరించారు. పోలియో అనేది ప్రాణాంతకమైన వ్యాధి అని, దాని బారి నుండి పిల్లలను రక్షించడానికి వాక్సినేషన్ తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో, భారతదేశాన్ని పోలియో రహితంగా ఉంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీహెచ్‌పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ముగింపు కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం అల్లూరు రామకృష్ణ డిగ్రీ, పీజీ కాలేజీ ఆధ్వర్యంలో బోడి సత్రం గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ రెండు తరపున స్పెషల్ క్యాంప్ గురువారం ముగింపు రోజున ఉదయం మెడికల్ క్యాంపు, గ్రామంలోని ప్రజలకు ఆరోగ్య మీద అవగాహన సదస్సు, గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంపులో ప్లాంటేషన్, డ్రగ్స్ చైల్డ్ లేబర్, బాల్యవివాహాల మీద అవగాహన చేసామని, ఈ క్యాంపు కార్యక్రమానికి సహకరించిన స్కూల్ హెచ్ఎం సురేష్‌కి, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లికార్జున రెడ్డి, సుధీర్ సింగ్, అధ్యాపకులు, విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణపట్నంలో స్వచ్ఛత పక్వాడ వారోత్సవాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామపంచాయతీ కేంద్రంగా అర్కాటి పాలెం గ్రామం నందు గురువారం ఇండియన్ కోస్ట్ గార్డ్ స్వచ్ఛత పక్వాడ వారోత్సవాలు జరిగినాయి. ఆ శాఖ ఉన్నతాధికారులు లోకేష్, మెరైన్ ఎస్ఐ అంజిరెడ్డి హాజరై మత్స్యకారులకు చేపల వేట అంశంపై సమగ్రమైన విషయాలు తెలియజేస్తూ నిబంధనలు వివరించారు. మత్స్యకారులకు అధికారులకు మధ్య మంచి సంబంధాలు కొనసాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం నందు శుక్రవారం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతనంగా ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల్లో ఎస్. శివ కుమార్‌ని ప్రెసిడెంట్‌గా అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.శివకుమార్ ఉద్యోగ లందరికీ ఎల్లవేళలా అన్ని విషయాల్లో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ నుండి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ఒక ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మాత్రమే సాధించగలరని ఉద్యోగుల సమస్యలకై ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు ప్రెసిడెంట్ ఎస్. శివకుమార్ అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.ప్రతిమ వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ సిహెచ్ శ్రీదేవి, ఎంపీడీవో వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ జె.వీరయ్య, వైస్ ప్రెసిడెంట్ కె.రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఫోర్ ఓ.సుజల్ కుమార్, సెక్రెటరీ డీవీ నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ఉషారాణి జాయింట్ సెక్రెటరీ ఉమెన్ వై.ప్రశాంతి, జాయింట్ సెక్రెటరీ ఏ.వేణు కుమార్, సెక్రటరీ ఎన్.బసవ మోహన్ జాయింట్ సెక్రెటరీ ఎం.పల్లవి, జాన్ సెక్రటరీ బి.రూబెన్, అండ్ సెక్రటరీ కె.భాస్కర్, జాయింట్ సెక్రెటరీ అరుణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ జి.సుధా ఈ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల గెజిటెడ్,నాన్ గెజిటెడ్ ఉద్యోగులు భారీగా హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## తిరుపతి రూరల్ మండలం ఎమ్మార్వోగా జనార్ధన్ రాజు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం ఎమ్మార్వో గా జనార్ధన్ రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ మండలం రెవిన్యూ సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చాలతో సాదర స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన రామానుజులు నాయక్ కలెక్టరేట్‌కు బదిలీ పైన వెళ్లారు.



## అభివృద్ధి సంక్షేమం ఆపడం వైసిపి తరం కాదు

**– సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ తన నివాస గృహమునందు గురువారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ఓర్వలేకనే వైసిపి నాయకులు పీపీలపై వారు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పీపీ విధానం అంటే వాళ్లకు తెలియదని, ప్రభుత్వ ప్రవేట్ భాగస్వామ్యంతో వైద్య కళాశాల నిర్మించి పేదలకు వైద్య విద్యను అందించడం లాంటిది అని అన్నారు. మా ప్రభుత్వంలో 15 కళాశాలలో తెచ్చామంటున్నారు అవి కేవలం మీ స్వలాభం కోసం తెచ్చుకున్నవే నని, కోటి సంతకాలు సేకరించామంటున్నారు విద్యావంతులు మేధావులు ఎవరైనా సంతకాలు పెట్టారా, మీ కార్యకర్తలు మాత్రం పెట్టినవే కదూ అని, అమరావతి రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో ఇచ్చారని మీ ప్రభుత్వం ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో 33 సెంట్లు భూమిని కూడా రైతులు మిమ్మల్ని నమ్మి ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు, సుబ్రహ్మణ్యం, నూర్ష షా, అఫ్రోజ్, వినోద్, జగదీష్, గంగాధర్, సిద్ధన్న, మజ్ను, నూర్, పర్వేజ్ ,ముబారక్, సుహేల్, షాదిక్ ,షాకీర్ ,అల్తాఫ్, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– అంగన్వాడీలు డిజిటల్ దిశగా ఉచిత 5జీ ఫోన్ల పంపిణీ**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమం, వారి పనిలో డిజిటల్ సామ ర్థ్యాన్ని పెంపొందించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసిందని మున్సిపల్ పార్టీ అధ్య క్షులు కాణిపాకం వెంకటేష్ అన్నారు.కుప్పం కడ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అంగన్వాడీ మహిళకు ఉచిత 5జీ ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 5జీ మొబైల్ ఫోన్ల పంపిణీ కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదని, ఇది అంగన్వాడీ వ్యవస్థలో సాంకేతిక విప్లవానికి నాంది అని అన్నారు.ఈ కార్యక్రమం అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా ప్రజలకు అందించడానికి దోహదపడుతుంది అని ఆయన అన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించిందని, వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధ కాణిపాక వినాయక స్వామి ఆలయం డైరెక్టర్ వసంతమ్మ, కడ సభ్యురాలు సుగుణమ్మ, గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుబ్బ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రతి వ్యవసాయ రైతుకు యూరియా అందిస్తాం: ఏఓ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకి యూరియా అందిస్తామని, రబీ సీజన్లో వరి పంట పెట్టే రైతులకు దశలవారీగా యూరియా అందిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సింగల్ విండో కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో మండల వ్యవసాయ అధికారి మమత తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల్లో యూరియా పంపిణీలో అవకతవకలపై వస్తున్న వార్తలో అవాస్తవమని తెలిపారు. మండలంలో వరి పంట పెట్టే రైతులకు దశలవారీగా ప్రతి ఒక్క రైతుకి యూరియా అందిస్తామన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సహాయ సహకారాలతో ప్రతి వ్యవసాయ రైతుకి యూరియా అందిస్తామని తెలిపారు. ఎలాంటి రాజకీయాలకి తావు లేకుండా ప్రతి రైతుకు యూరియా అందించడం మా బాధ్యత అని తెలియజేశారు. ఇప్పటివరకు మండలంలో 2255 బ్యాగుల ఏరియా పంపిణీ జరిగిందని తెలిపారు.

## తిరుమలలో యువకుడి ఆత్మహత్యాయత్నం

**– పదునైన చాకుతో తన చేతులు తానే కోసుకున్నాడు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని కార్యాలయం ముందు యువకుడు పదునైన చాకుతో వచ్చి తన చేతులు గాయపరచుకున్నాడు. అక్కడే ఉంటున్నా ఒక అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయి నాకు కావాలి అని అక్కడి ప్రజలను కత్తితో బెదిరిస్తూనే ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు, దేవస్థానం విజిలెన్స్ అధికారులు యువకుడి నుండి పదునైన చాకును తీసుకోవడానికి ప్రయత్నించారు. కానీ అధికారులు దగ్గరకు వస్తే, అతను తన మెడను కోసుకుంటానని బెదిరించాడు. ఆ యువకుడు అరగంటకు పైగా అధికారులను బెదిరించాడు. చాలా కష్టం మధ్య, విజిలెన్స్, పోలీసులు యువకుడిని పట్టుకుని, కత్తిని లాక్కుని అశ్విని ఆసుపత్రికి తీసుకెళ్లారు.తర్వాత, విచారణలో, అతను తన పేరు శ్రీనివాస్ అని, తాను చాలా సంవత్సరాలుగా తిరుమలలో నివసిస్తున్నానని, చిన్న వ్యాపారం చేస్తున్నానని చెప్పాడు. అతనికి చికిత్స తర్వాత పూర్తి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు. విభాగం స్పందించి అతనిని మెరుగైన వైద్యంకు అశ్విని ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**– జిల్లా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ పిలుపు**

**– దివ్యంగు పిల్లలకు పుస్తకాలు అందజేత**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై శ్రద్ధ చూపి వారి ఎదుగుదలకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ పిలుపునిచ్చారు. ఉయ్ సపోర్టు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసూనిసా బేగం ఆధ్వర్యంలో బైరాగి పట్టిడలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం అందిస్తున్న అన్ని మినహాయింపు సౌకర్యాలను అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు. ప్రత్యేక అతిధులుగా హాజరైన జిల్లా సహిత విద్య సమన్వయకర్త డి.చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి అర్బన్ మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ భవితా కేంద్రంలో వారంలో రెండు రోజులు ఫిజియోథెరపీ క్యాంపులను నిర్వహిస్తున్నామని, అవసరమైన ప్రత్యేక అవసరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిత కేంద్రాలకు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలకు పంపించి వారి అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. తహసునిసా బేగం మాట్లాడుతూ ప్రతిభావంతులైన పిల్లలలో ప్రతిభ దాగి ఉంటుందని, దాగి ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉయ్ సపోర్టు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వి ఎం ఎస్ రోహిత్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, స్టీల్ బాక్సులు అతిధులచే అందజేశారు. అలాగే భవిత కేంద్రంలో 200 మంది పిల్లలకు భోజనం వసతి కల్పించి విద్యార్థులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆ ట్రస్టు వ్యవస్థాపకురాలను అతిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఎం సురేష్, ఏఎంఓ చంద్రశేఖర్ నాయుడు, ఏపీఓ సుధాకర్ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరంధామనాయుడు, హేమాద్రి, భవాని, జ్ఞానమ్మ, జేష్మ, రహమతుల్లా, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ సిటీ ఫేజ్ -2 కు భూసేకరణ పనులు వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ సిటీ ఫేజ్ -2 కు సంబందించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు శ్రీ సిటీ ఫేజ్ - 2 కి సంబందించి వెబ్ ల్యాండ్, ఎల్ జి ఫేజ్-1,2 పెండింగ్ భూసేకరణ పనులు, కోర్టు కేసులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ -2, ఎల్ జి ఫేజ్ -1,2కు సంబందించి పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, సత్యవేడు వరదయ్యపాలెం తహసీల్దార్లు,ఆర్ఐ లు, విఆర్ఓ లు, కలెక్టరేట్ భూసేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి ఎస్ఐగా మారెప్ప

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా మారెప్ప బాధ్యతలు చేపట్టారు. ప్రొబేషనరీ శిక్షణ ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ పెద్దపంజాణి ఎస్ఐగా మారెప్పను నియమించారు. ఈసందర్భంగా ఎస్ఐ మారెప్ప మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తొలి ప్రాధాన్యత ఇస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ యూనియన్ నాయకులు



చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్తూరు ఎన్టీఆర్ బస్టాండు మార్కెట్లోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మార్కెట్ యూనియన్ సభ్యులు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మధ్యాహ్నం యూనియన్ అధ్యక్షులు కోదండ బాబు, ప్రధాన కార్యదర్శి ఓ.ఎస్.హరి, సభ్యులు ఎమ్మెల్యేని కలిసి గజమాలతో సత్కరించారు. మార్కెట్లో వ్యాపారస్తుల సమస్యలను ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెదేపా టీఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు జగ్గా, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరీక్షలకు అనూహ్య స్పందన

**– డాక్టర్ అనిల్ కుమార్ నాయక్**



**యాదమరి, మేజర్‌న్యూస్ :** యాదమరి ప్రాథమిక ఆరోగ్య విశేషకేంద్రంలో సిఎంసి వారి సౌజన్యంతో నిర్వహించిన సర్వేకల్ క్యాన్సర్ పరీక్షలకు విశేష స్పందన లభించింది. గురువారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఎంసి వేలూరు గైని ఆంకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అనన్య వారి బృందంతో 30 సంవత్సరాలు పైబడి 60 సంవత్సరాల లోపు వయసుగల మహిళలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు వందమంది మహిళలు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మహిళల లు అత్యధికంగా క్యాన్సర్ బారిన పడి మృతి చెందుతున్నారని ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే అలాంటి మరణాలు జరగకుండా నిరోధించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే ఈ పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఎంసి గైనిక్ అంకాలజీ ఏవో జమాల్ ఇబ్బంది ఏంజెల్ అందు పబ్లిక్ హెల్త్ నర్స్ నిర్మలమ్మ సూపర్వైజర్లు. లక్ష్మీపతి. సెల్వరాణి. కేంద్ర నాథ్ రెడ్డి. ఎం ఎల్ హెచ్ పి లు. మహిళా ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిగ్రీ 4 వ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన నాల్గోవ సెమిస్టర్ ఫలితాల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. బీకాం నందు ఎం. నమిత 10 పాయింట్లు గాను 9.32, ఎండి. అజిజునిస – 9.28, బిసిఏ నందు ఎం. ధరణి – 9.18, ఆర్ పూజ 8.72 , బీబీఏ నందు సి హేమలత – 9.07, ఆర్. దేవర్శిని – 8.95, బిఎస్సి నందు సి.గీతిక– 8.81 , ఆర్ .పావని 8.64 , బీఎస్సీ నందు ఎన్. సంతోష్ – 8.26, జే. భరత్ 8.11 పాయింట్ల మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించాలని తెలిపారు. అదేవిధంగా కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ నందు ఇద్దరు విద్యార్థులు 10కి 10 పాయింట్స్ సాధించారని తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ సాగర్ రాజు, ప్రిన్సిపాల్ సుధారాణి లు అభినందించారు.

## జూడో పోటీలకు ఎస్వీజేసి విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజస్థాన్ వేదికగా ఈ నెల 19వ తేదీ నుంచి 28వరకు జరగనున్న జాతీయ బ్లైండ్ జూడో ఛాంపియన్ పోటీలకు ఎస్వీ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రిన్సిపల్ సి ప్రకాష్ బాబు జాతీయ పోటీలకు ఎంపికైన పి.యశ్వంత్ రెడ్డి, బీ అంజి, వీ నవీన్, ఏ జీవన్ బాబు, ఎమ్ అంజిలను ప్రత్యేకంగా అభినందించారు. ఆత్మ విశ్వాసం, పట్టుదల, కృషికి కళాశాల విద్యార్థుల ప్రతిభ నిదర్శనమని కొనియాడారు. జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి జిల్లాకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## టెట్ పరీక్షకు 95శాతం మంది హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలో రెండవ రోజు జరిగిన టెట్ పరీక్షకు 95 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు డీఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఉదయం సెషన్లో 7 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 333 మంది హాజరు కావాల్సి ఉండగా 302 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాలల్లో జరిగిన రెండవ సెషన్ పరీక్షలకు 470 మంది హాజరు కావాల్సి ఉండగా 420 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలియజేశారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు పరీక్ష కేంద్రాలల్లో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

## డిగ్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :**ఎస్వీయూ పరిధిలో డిగ్రీ నాల్గవ సెమిస్టర్ ఫలితాలను గురువారం విడుదల చేసినట్లు వర్సిటీ పరీక్షల డీన్ ప్రొఫెసర్ సురేంద్ర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం వర్సిటీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని సూచించారు.

## కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో కొత్త లకేజీ కేంద్రం ప్రారంభం



**తిరుపతి, మేజర్ న్యూస్ :** సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా అలిపిరి టోల్గేట్ వద్ద కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం రెండు లకేజీ తనిఖీ వ్యవస్థను ప్రారంభించారు. లకేజీ తనకి వ్యవస్థను కెనరా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రాజు, చీఫ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి మురళీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. లకు వచ్చే భక్తుల లగేజీని భద్రంగా చేర్చడమే లక్ష్యంగా తమ సేవాభావంగా భావిస్తామని కెనరా బ్యాంక్ ఎండి పేర్కొన్నారు. భద్రత మౌలిక సదుపాయాలు పెంచడంలో తమ సహకారాన్ని కెనరా బ్యాంకు వారు అందించడం పట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ జనరల్ మేనేజర్ రవీంద్ర కుమార్ అగర్వాల్, రీజనల్ హెడ్ రామమోహన్, డివిజనల్ మేనేజర్ సువర్ణ కృష్ణ, కెనరా బ్యాంకు తిరుమల బ్రాంచ్ మేనేజర్ జయసింహ, విజిలెన్స్ డిఎస్పి గిరిధర్, సీఐ రామకృష్ణ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులకు టీడీపీ నేతల పెళ్లిరోజు శుభాకాంక్షలు

**తడ మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం,అమృత సరళ దంపతులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం సాయంత్రం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నివాసంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మైలారి రాజశేఖర్, సంచి కృష్ణయ్య పలువురు నాయకులు నెలవల సుబ్రహ్మణ్యం దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.



## 13న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి



**పలమనేరు మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన జరుగు నేషనల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని పలమనేరు సీనియర్ సివిల్ న్యాయమూర్తి వావిలి ఆది నారాయణ, పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులను, పోలీస్ అధికారులకు రాజీమార్గంలో కేసులను రాజీ చేయాలన్నారు. కోర్టులో పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను బ్యాంకుకేసులను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి లిఖిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ సీనియర్ న్యాయవాదులు పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుచానూరు పద్మావతి ఘాట్ అభివృద్ధి పనులను పరిశీలన

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుచానూరులో పద్మావతి ఘాట్‌ను మరింత విస్తృతంగా, అందంగా అభివృద్ధి చేసేందుకు తీసుకునే చర్యలను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గురువారం అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలిస్తూ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి ఘాట్ అభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలను పరిశీలించారు: సుమారు 200 మీటర్ల విస్తీర్ణంలో ఘాట్ అభివృద్ధి, 10,000 నుండి 20,000 మందికి సీటింగ్ సామర్థ్యం కలిగిన విశాల ప్రదేశం ఏర్పాటు. ప్రతిరోజూ గంగా హారతి సమయంలో ఆధ్యాత్మిక లేజర్ ప్రదర్శన నిర్వహించే ప్రతిపాదన. భక్తుల కోసం సౌకర్యాలు, భద్రత మరియు ప్రవేశ మార్గాలపై విస్తృత చర్చ. అధికారుల నుండి వివరాలు తెలుసుకున్న దివాకర్‌రెడ్డి ఈ ప్రాజెక్టును త్వరితగతిన అమలు చేసేందుకు అవసరమైన దశలను వేగవంతం చేయాలని సూచించారు.



## నవోదయ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్ కు విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా త్వరలో నిర్వహించనున్న నవోదయ 2028 పరీక్షకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మోడల్ పరీక్షను స్థానిక విశ్వం స్కూల్లో గురువారం నిర్వహించారు. విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించిన నవోదయ 2028 మోడల్ ఎంట్రన్స్ టెస్ట్ కు విశేష స్పందన లభించింది. నవోదయ ప్రవేశ పరీక్ష నమూనాలోనే రూపొందించిన ఈ పరీక్షకు మొత్తం 347 మంది విద్యార్థులు పాల్గొనారు. ఈ సందర్భంగా కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థి ముందుండాలంటే చిన్న వయసులోనే కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధం కావాలి, చిన్న వయసులోనే శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడం వల్లే జాతీయస్థాయి పరీక్షల్లో విజయాలు సాధ్యమవుతాయన్నారు. విశ్వం విద్యార్థులు నవోదయ 2025 ప్రవేశ పరీక్షలో సాధించిన 69 సీట్లు రాష్ట్రవ్యాప్తంగా ఏ సంస్థకీ లేని అసాధారణ రికార్డు. ఇది విశ్వం విద్యా నాణ్యతకు నిదర్శనం అని అన్నారు. ప్రవేశ పరీక్ష గురించి మరిన్ని వివరాలకు 8688888802, 9399976999 నంబర్లను, వరదరాజ నగర్ లోని విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంను సంప్రదించగలరు అని తెలిపారు.



## బీసీ సమితి రాష్ట్ర అధ్యక్షుడుగా జయచంద్రగౌడ్

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడుగా తిరుపతికి చెందిన బి.జయచంద్ర గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు విజయవాడలో జరిగిన సమా వేశంలో ఆయన జస్టిస్ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ నారగోని చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల సాధన కోసం శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని జయచంద్రగౌడ్ తెలిపారు. సంఘ బలోపేతంతో పాటు బీసీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంఘర్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ అభివృద్ధికి కృషి

**– జనసేన పార్టీ నేత పసుపులేటి నవీన్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాముని శ్రీకాళహస్తి జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, పార్టీలో చేరికలు, క్రియాశీలక సభ్యత్వం నమోదు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రస్తుత పార్టీ పరిస్థితిని నవీన్ కుమార్ వివరిచేయగా, పార్టీ బలోపేతానికి అవసరమైన వ్యూహాలపై రాము సూచనలు అందించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ త్వరలో శ్రీకాళహస్తికి చీఫ్ టీమ్ రానున్నదని, స్థానిక సమస్యలు, లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు సంబంధించిన గ్రౌండ్ లెవెల్ రిపోర్ట్ సిద్ధం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు.

## ఇన్ ప్రిన్సిపల్ లేఔట్ నందు అభ్యంతరాలుంటే తెలపండి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని 1/1, 47/2 వార్డు సచివాలయ పరిధిలోని తిమ్మినాయుడు పాలెం లెక్కదాఖలలో ఏర్పాటు చేసిన ఇన్ ప్రిన్సిపల్ లేఔట ( ఐపీఎల్ పి)లో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తెలిపాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ప్రకటన మేరకు తేదీలు. ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకు తిరుపతి నగర పాలక సంస్థ నందు 1/1 వార్డు 47/2 వార్డు సచివాలయాల పరిధిలో వరుసగా తిమ్మినాయుడు పాలెం రెవెన్యూ గ్రామ లెక్క దాఖల్లో 0.90 సెంట్లు అక్కరాంపల్లి రెవెన్యూ గ్రామ లెక్క దాఖలలో ఎకరా 4.74 సెంట్లు గల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్-2025 ద్వారా ఐ పి ఎల్ పి (ఇన్ ప్రిన్సిపల్ లేఅవుట్ పాటర్న్) నెం ఐపీఎల్ పి2020/తుడా/తిరుపతి/001013, ఐపి ఎల్ పి2020/తుడా/%ఖూ%/001016లను తయారుచేసి నగరపాలక సంస్థ కార్యాలయం, 1/1 వార్డు 47/2 వార్డు సచివాలయాల నోటీసు బోర్డుల నందు ప్రజలకు పరిశీలన నిమిత్తం అందుబాటులో ఉంచారు. అందులో ఎటువంటి సలహాలు, సూచనలు అభ్యంతరాలు ఉన్న ఎడల నగరపాలక సంస్థ కార్యాలయానికి నేటి నుండి 15 రోజులలోపు వ్రాతపూర్వకంగా తెలిపాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## ఆలయాల్లో ఎమ్మెల్యే గురజాల పూజలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గురువారం నగరంలో పలు ఆలయాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గిరింపేటలోని శ్రీ దక్షిణామూర్తి స్వామివారిని ఉదయం దర్శించుకున్నారు. శ్రీ దక్షిణామూర్తి ఆలయ 21వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖ ప్రవచన కర్త శ్రీ రాధా మనోహర్ దాస్‌ని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కొంగారెడ్డిపల్లిలోని శ్రీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎ.ఎస్.మనోహర్, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు కాజూరు బాలాజీ, లోకేష్ రెడ్డి, ఓ.రాందాస్, రాజేశ్వరి, లీలావతి, రాణి, మాజీ కార్పొరేటర్లు, తెదేపా నగర, అనుబంధ కమిటీల సభ్యులు, డివిజన్ ఇన్చార్జులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ ఉద్యోగి ఇంటిలో భారీ చోరీ

**-320 గ్రాముల బంగారం, 10 లక్షల నగదు అపహరణ**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు అమ్మవారి గుడిలో దఫెదర్‌గా పని చేస్తున్న తిరుపతి రూరల్ పెరుమూలపల్లి పంచాయతీలోని ఎస్వీనగర్‌లో నివాస ముండు వి .మురళి మోహన్ ఇంటిలో బుధవారం రాత్రి చేతివాటం ప్రదర్శించారు. దొంగలు, బుధవారం మధ్యాహ్నం విధులకు వెళ్లిన మురళీమోహన్ అతని భార్య కూతురు వివాహ ఏర్పాట్లపై బెంగళూరుకు వెళ్ళారు, తిరిగి గురువారం ఉదయం ఇంటికి చేరుకొన్న కుమార్తె గాయత్రి ఇంటి తలుపులు తెరచి ఉండడానికి గమనించి తండ్రికి సమాచారం ఇవ్వడంతో ఇంటికి చేరుకుని పరిశీలించి దొంగతనం జరిగినట్లు గుర్తించి అతను పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి పోలీసులు క్లూస్ టీం ఫింగర్ ప్రింట్ అధికారుల చేరుకొని ఆధారాలు సేకరించారు. బాధితుడు మురళీకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తిరుపతి రూరల్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారిస్తున్నట్లు రూరల్ సీఐ చిన్న గోవిందు వెల్లడించారు.

## 5 జీ ఫోన్లతో అంగన్‌వాడీ సేవలు విస్తృతం

**– ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అంగన్‌వాడీ సేవలను మరింత పారదర్శకంగా విస్తృతం చేసేందుకు 5జీ మొబైల్స్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వేగంగా సేవలు అందించేందుకు ఈ మొబైల్స్ దోహదపడతాయని ఆయన చెప్పారు.అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్‌లు, బ్లాక్ కో ఆర్డినేటర్‌లకు 5జీ మొబైల్స్ అందించే కార్యక్రమాన్ని కుప్పం కడ కార్యాలయంలో గురువారం లాంఛనంగా ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలోని అంగన్వాడీలకు 430 మొబైల్ ఫోన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, కడ అడ్వైజర్ రాజకుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, ఏరియా ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్ , గుడిపల్లి మండలం పార్టీ అధ్యక్షులు సుబ్బు నియోజకవర్గం యువత అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు వినియోగం సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం పుంగనూరు డివిజన్ పరిధిలోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, రొంపిచర్ల, పులిచర్ల, పెద్దపంజాణి , గంగవరం మండల వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి,ఎరువుల డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ అధ్యక్షతన రబీ-2025-26 సీజన్ లో ఎరువుల వినియోగం, రైతులు పండించిన పంటలను ఈ పంటలో నమోదు చేయడం, సేంద్రియ వ్యవసాయం గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రాధ, మోహన్ కుమార్, సుధాకర్, జ్యోతమ్మ, శ్రావణి, లీలాకుమారి, హేమలత పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిధులు ఖాళీ చేసిన కాంట్రాక్టర్

▶ ఉదాసీనతగా వ్యవహరిస్తున్న అధికారులు ▶ ఆక్రోశం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లికార్జునపురం అంగన్వాడి భవన నిర్మాణం సంవత్సరాలుగా నిలిచిపోయి ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. గత ప్రభుత్వం పాలనలో రూ.13.60 లక్షలు కేటాయించగా, కాంట్రాక్టర్ నిధులు డ్రా చేసిన తర్వాత పని ఆపేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఈ అంశంపై కనీస పరిశీలన చేయకపోవడం, స్థలాన్ని పట్టి చూడకపోవడం గ్రామ ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. పేద గిరిజన కుటుంబాల చిన్నారులకు ఉపయోగపడే ఈ అంగన్వాడి భవనం ఇలా అర్ధాంతరంగా ఆగిపోవడం విచారకరం అని వారు మండిపడుతున్నారు. భవన నిర్మాణంలో జరిగిన అవకతవకలను వెలికి తీసి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, నిలిచిపోయిన పనులు తక్షణమే పునఃప్రారంభించి భవనాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్నారులు నష్టపోకూడదని ప్రజలు ఘాటుగా స్పందిస్తున్నారు.

# కాస్మోటిక్స్ షాపులో విజిలెన్స్ అధికారులు దాడులు






**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని చిన్న బజారు ప్రాంతంలో ఉన్నటువంటి షావన్ కాస్మోటిక్స్ దుకాణంలో గురువారం నెల్లూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నరసింహ రావు, సేల్ టాక్స్ అధికారి విష్ణు రావు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వారు డూప్లికేట్ పేస్ క్రీమ్స్, కాస్మోటిక్స్ అమ్ముతున్నట్లు కనుగొన్నారు అదేవిధంగా ఎక్స్‌పైరీ అయిన ఫెయిర్ అండ్ లవ్లీ, షాంపూలు, ఇతర మెటీరియల్ కనుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజిలెన్స్ అండ్ఫోర్స్మెంట్ డీజీ ఉత్తరాల మేరకు నెల్లూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ కె.శ్రీనివాసరావు వారి సమాచారం మేరకు డెగ ఆపరేషన్ నిర్వహించి షాపును నిర్వాహకులు చేస్తున్నది మోసమని గ్రహించి ఈ షాపులో దాడులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. షాపు నిర్వాహకులు కాస్మోడిక్స్ పై ఉన్న లేబుల్స్ తీసివేసి డూప్లికేట్ పేర్లతో తయారు చేసిన లేబుల్ లను అతికించి 600 విలువచేసే వాటిపై 1600 రూపాయల లెక్కన వసూలు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని, అదేవిధంగా కాల పరిమితి ముగిసిన ప్రొడక్ట్స్ అమ్ముతున్నారని, అమ్మిన ప్రొడక్ట్స్‌కు సైతం బిల్లులు ఇవ్వకుండా, జీఎస్టీ కూడా లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నారని షాపు నిర్వాహకులపై కేసు నమోదు చేస్తూ షాపును సైతం సీజ్ చేసి వారిని లా అండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగిస్తున్నట్లు వారు వివరించారు.

# వీఎస్‌యూలో స్టార్టప్‌లపై సామర్థ్య నిర్మాణ సదస్సు






**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ డెవలప్మెంట్–ఫ్రం ఐడియా టు ఎగ్జిక్యూషన్' పేరుతో వారం రోజుల సామర్థ్య నిర్మాణ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య టీ.వీరారెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సదస్సును టూరిజం విభాగాధిపతి డాక్టర్ పి.సుజాత సమన్వయం చేస్తున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. నేటి యువతలో స్టార్టప్‌లపై ఆసక్తి పెరుగుతుండటాన్ని అభినందించారు. సంప్రదాయ ఉద్యోగాలకు మాత్రమే కాకుండా సొంత ఆలోచనలను వ్యాపారాలుగా అభివృద్ధి చేయడానికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. మార్కెట్ అవగాహన, ప్రణాళిక, టీమ్‌వర్క్, సృజనాత్మకత వంటి అంశాలు స్టార్టప్ విజయానికి కీలకమని సూచించారు. మంచి ఐడియా ఉన్న విద్యార్థులకు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయం, మార్గదర్శకత్వం అందిస్తుందని వెల్లడించారు. కీ నోట్ స్పీకర్‌గా పాల్గొన్న శ్రీ వంశీ కృష్ణ రాయల (సీఈఓ, రూసా–ఎస్వీయూ) స్టార్టప్‌ల ప్రాముఖ్యత, ఆలోచనల అమలు విధానం, పెట్టుబడుల అవకాశాలు, మార్కెట్ రీసెర్చ్, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. స్టార్టప్ ప్రయాణంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు ధైర్యం, నెట్‌వర్కింగ్, నిరంతర అభ్యాసం అవసరమని తెలిపారు. తరువాత అతిథులకు శాలువాలు, మెమెంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో–కోఆర్డినేటర్ విక్రమ్ కుమార్, ఆచార్య జవహర్ బాబు, డాక్టర్ త్యాగరాజు, డాక్టర్ నీలమణికంటతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీబీ నివారణ సిబ్బందితో నెలవారి సమీక్ష



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదరవల్లి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ఉన్నటువంటి స్థానిక బీవీ నగర్‌లోని డామేన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్‌లో టీబీ నివారణ సిబ్బందితో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి మాట్లాడుతూ.. టీబీ నివారణ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, క్షేత్రస్థాయిలో టీబీ పేషెంట్లకు అందుతున్న సేవల గురించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ గురించి టీబీ యూనిట్ వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి టీవీ సూపర్వైజర్లు, ల్యాబ్ సూపర్వైజర్లు, టీబిహెచ్ వీలు, డిస్టిక్ సూపర్వైజర్స్ స్టాప్, భవ్య సిబ్బంది, డ్యామేన్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలకి బయలుదేరిన అయ్యప్ప భక్తులు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం పాతాళపల్లి మజార గ్రామం గోవిందంపల్లిలోని గురువారం రామాలయంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షులు బిజీవేముల పిచ్చిరెడ్డి శబరిమలకి వెళ్లే అయ్యప్ప భక్తులకు పండ్లు అందజేసి ఆశీర్వాదం పొందారు. ప్రత్యేక వాహనంలో అయ్యప్ప భక్తులు శబరిమలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తుల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

### సబ్సిడీలు అందుతాయా..

## రుణాలు రద్దవుతాయా..

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీలో, ఆత్మకూరు మండలంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఇతర కార్పోరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారి జీవనోపాధికోసం సబ్సిడితో రుణాలు మంజూరుచేసేలా ప్రభుత్వం నిర్ణయించగా అనేకమంది దరఖాస్తులు చేసుకోగా ప్రభుత్వం నుండి సబ్సిడి విడుదల కానందున ఎంపికైన వారికి ఈనాటికీ రుణాలు అందలేదు. ప్రభుత్వం నుండి సబ్సిడిలు విడుదలవుతాయా లేక రుణాలు రద్దవుతాయా అని చర్చించుకుంటున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం వివిద కార్పోరేషన్లనుండి సబ్సిడి రుణాలకు దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యులు నిర్వహించి ఈరుణాలనే రద్దు చేశారు. ఈదపా కూడా అలా జరుగుతుందా అనే సందేహం పలువురిలో వ్యక్తమవుతోంది. ఈఏడాది జనవరిలో అధికసంఖ్యలో స్వయం ఉపాధికోరే యువతీ, యువకులు ఆన్‌లైన్‌లో అన్ని ధృవీకరణలతో దరఖాస్తులు చేయగా వారికి ఇంటర్వ్యులు కూడా నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన కార్పోరేషన్‌వారీగా లక్ష్యంమేరకు ఈ దరఖాస్తుదారులనుండి ఎంపికచేసి ఆయా బ్యాంకులకు పంపారు. అయితే ప్రభుత్వం నుండి బ్యాంకులకు సబ్సిడి నిధులు విడుదల కాలేదు. దాంతో బ్యాంకర్లు రుణాలను లబ్దిదారులకు మంజూరుచేయడం లేదు. ప్రభుత్వం నిర్ధేశించిన రుణం మొత్తంలో 50శాతం సబ్సిడిగా విడుదలచేయాల్సి ఉంది. కానీ ఎనిమిదినెలలు గడిచినా ఇంకా ప్రభుత్వం నుండి బ్యాంకులకు సబ్సిడి నిధులు విడుదల కాలేదు. ఆత్మకూరు మండలంలో 46మందికి 50శాతం సబ్సిడితో బ్యాంకులనుండి రుణాలు పొందేందుకు ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించి ఆదేశాలివ్వగా అధికారులు దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యులు నిర్వహించి అర్హులను ఎంపికచేశారు. కాగా ఈదపా తెలుగుదేశం ప్రభుత్వం రావడం, కార్పోరేషన్‌రుణాలు పునరుద్దరించడం, ఆమేరకు దరఖాస్తులు, ఇంటర్వ్యులు, ఎంపికల ప్రక్రియ పూర్తికాగా ప్రభుత్వం సబ్సిడి విడుదల చేయనందున రుణాల మంజూరు నిలిచిపోయిఉంది. ప్రభుత్వం వెంటనే పరిశీలించి సబ్సిడి విడుదల చేయాలని లబ్దిదారులుగా ఎంపికైనవారు ముక్తకంఠంతో కోరుతున్నారు.